# ఖరీఫ్ పంట కోత సమయంలో అంచనా ధరలు, 2015-16

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ సెంటర్ (AMIC) వారు ఈ క్రింది పటలకు అంచనా ధరలు విడుదల చేశారు దీని ప్రకారం.

**1) వేరుశనగ**

కర్నూలు మార్కెట్‌లో 15 సం॥ మోడల్ ధరలు ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా వేరుశనగ కాయలు కోత సమయానికి (సెప్టెంబర్, అక్టోబర్, 2015) దాదాపు ప్రతి క్వింటాలుకు రూ. 4000 ఉండే అవకాశం..

**2) ప్రొద్దు తిరుగుడు**

ప్రొద్దుతిరుగుడు విషయానికి వచ్చినట్లైయితే ఈ పంట గత 15 సం॥లుగా కర్నూలు మార్కెట్‌లో లభ్యమైన ధరలు ఆధారంగా చేసుకొని ఖరీఫ్ కోత నాటికి అంచనా వేయడం జరిగింది. ఈ అంచనాలు ప్రకారం ప్రొద్దుతిరుగుడు గింజలు ధరలు దాదాపుగా ప్రతి క్వింటాలుకు రూ. 3300 నుండి రూ. 3400వరకు వుండును (సెప్టెంబర్, అక్టోబర్, 2015).

**3) మొక్క జొన్న**

నిజామాబాద్ మార్కెట్‌లో 15 సం॥ మోడల్ ధరలు ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా మొక్క జొన్న కోత సమయం (అక్టోబర్, 2015) లో దాదాపుగా రూ. 1200 నుంచి 1300 వరకు ఉండే అవకాశం.

**4) పెసలు**

గత 10 సం॥ల పెసలు ధరలు సరళి తాండూరు మార్కెట్‌లో శాస్త్రీయ విశ్లేషణ చేసినప్పుడు ధరలు ఖరీఫ్ పంట కోతనాటికి ఏ విదంగా వుంటాయో విశ్లేషించినప్పుడు సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2015 నాటికి ప్రతి క్వింటాలుకు రూ. 5500 నుంచి 6000 వరకు వుండును.

**5) కందులు**

తాండూరు మార్కెట్‌లోని మోడల్ ధరల ఆధారంగా చేసినటువంటి విశ్లేషణ ప్రకారం కందుల ధరలు జనవరి 2016 నాటికి ప్రతి క్వింటాలుకు రూ. 5300 నుండి 5500 వరకు ఉండే అవకాశం.

**6) సోయా చిక్కుడు**

నిజామాబాద్ మార్కెట్‌లో గత 15సం॥ మోడల్ ధరలు ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా సోయాచిక్కుడు పంట కోత సమయంలో డిసెంబరు, 2015, జనవరి, 2016 నాటికి ప్రతి క్వింటాలుకు రూ. 3000 వరకు వుండును.

**7) ప్రత్తి**

వరంగల్ మార్కెట్ యొక్క గత 14 సం॥ సరాసరి ధరలను ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా ప్రత్తి పంట కోత సమయానికి (అక్టోబర్, 2015 నాటికి) దాదాపుగా ప్రతి క్వింటాలుకు రూ॥ 4000 వరకు వుండును.

**8) మిరప**

గుంటూరు మార్కెట్ యొక్క 18 సం॥ సరాసరి ధరలను ఆధారంగా చేసినటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా మిరప పంట కోత సమయం నాటికి జనవరి, ఫిబ్రవరి 2016 నాటికి ప్రతి క్వింటాల్‌కు దాదాపు రూ. 6500 నుండి 7000 వరకు వుండును.

**9) పసుపు**

నిజామాబాద్ మార్కెట్ యొక్క సరాసరి ధరలను ఆధారంగా చేసునటువంటి శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా పసుపు పంట కోత సమయానికి జనవరి 2016 నాటికి దాదాపుగా ప్రతి క్వింటాల్‌కు దాదాపు రూ. 7200 నుండి 7500వరకు వుండును.